

# నవభూమి హైదరాబాద్

20 జూన్ ,2025 శుక్రవారం|పేజీలు:10

www.epaper.navabhoomi.in


# బనకచర్లను అడ్డుకోండి



- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన
- గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్వోసీ ఇవ్వండి
- జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 19:** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్-1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ-1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ-1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం-బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు.

కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

**మేం 1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వండి....**


తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేప్టటే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## తెలంగాణ రైజింగ్ 2047

# విజన్ భేష్

- సీఎం రేవంత్ రెడ్డికి యూకే మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసలు
- లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్న తెలంగాణ, టీబీఐజీసీ ప్రతినిధులు




**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 19:** న్యూ ఢిల్లీ: తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ అద్భుతంగా ఉందని యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. 1997-2007 మధ్య పదేళ్ల పాటు యూకేకు ప్రధానమంత్రిగా, సుదీర్ఘకాలం ఇంగ్లాడ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించిన టోనీ బ్లెయిర్ రాజకీయాల నుంచి తప్పుకున్న తర్వాత ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని నాయకులకు విజన్, వ్యూహరచన... వాటి అమలుకు సహకరించాలనే ఉద్దేశంతో టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ ను స్థాపించారు. భారత్ పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్‌తో ఢిల్లీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో రైతులు, యువత, మహిళలు వంటి విభిన్న వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి టోనీబ్లెయిర్‌కు తెలియజేశారు. మానవ అభివృద్ధి సూచికల్లో అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పట్టణ, పట్టణ శివారు, గ్రామీణ ప్రాంతాల వారీగా తాము అమలు చేయబోయే సూక్ష్మ ప్రణాళికను యూకే మాజీ ప్రధానమంత్రికి సీఎం తెలియజేశారు. లితెలంగాణ రైజింగ్ 2047లి ముఖ్య అంశాలను తెలియజేస్తూ, ఈ విజన్‌ను 2025, డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు వెల్లడించనున్నట్లు సీఎం తెలిపారు. సుస్థిరాభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళిక ఉందని టోనీ బ్లెయిర్ ప్రశంసించారు. "భారత్ ఫ్యూచర్ సిటీ," "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ," "యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ" వంటి ప్రాజెక్టులపై టోనీబ్లెయిర్ ఆసక్తి చూపారు. ఇరు నేతలు గంటకుపైగా సమావేశమైన అనంతరం తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన, అమలులో భాగస్వామ్యానికి తెలంగాణ ప్రభుత్వం, ప్రతినిధులు ఉద్దేశ పత్రాన్ని పరస్పరం మార్చుకున్నారు. సమావేశంలో నీటి పారుదల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఏ.పి.జితేందర్ రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతినిధులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య



**కొండాపూర్-నవభూమి:** అదనపు కట్నం కోసం అత్తమామలు, భర్త, మరిది వేధింపులు తట్టుకోలేక ఓ వివాహిత కేబుల్ బ్రిడ్జి మీద నుంచి దుర్గం చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈస్ట్ అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన అంజయ్య కుమార్తె బి.సుష్మ(27)ను నేరేడ్ చెందిన గొల్లూరు ఆనంద్ అమృత్ ఇచ్చి 2025 జనవరి 31న పెండ్లి చేశారు. పెండ్లి సమయంలో కట్నం కింద ఆరు తులాల బంగారం, ఒక బుల్లె ట్ రూ. 5.5 లక్షలు ఇచ్చారు.అమృత్ ఓ కంపెనీలో సాఫ్ట్ చేస్తుండగా, సుష్మ మాదాపూర్ ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్ చేస్తున్నది. గత కొద్ది రోజులుగా అదనపు కట్నం తీసుకురావాలని సుష్మను భర్త అత్తమామలు ఆనంద్ పాలిన, మరిది జ్యోతిరాజ్ గురిచేస్తున్నారు. కట్నం విషయమై సుష్మకు అత్తమామలతో గొడవలు జరిగాయి. ఇటీవల సుష్మకు ఆరోగ్యం బాగలేకపోవడంతో గత శని, ఆదివారం ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సోమవారం అడ్డగుట్టలోని తల్లిదండ్రుల ఇంటికి వెళ్లింది. ఈ నెల 18న సాయంత్రం 3 గంటలకు ఆఫీస్ వెళ్తున్నానని తల్లిదండ్రులకు చెప్పిన సుష్మ ఇంట్లో నుంచి బయటకు వచ్చింది.ఆఫీస్ వెళ్లిన సుష్మ .. రాత్రి 8. 30 గంటలకు బయటకు వెళ్లి కేబుల్ మీదకు చేరుకొని దుర్గం చెరువులోకి దూకింది. ఆఫీస్ వెళ్లిన సుష్మ రాత్రి1 గంటకు ఇంటికి చేరాల్సి ఉన్నా, రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. సుష్మ పనిచేస్తున్న ఆఫీస్ కాల్ అడుగగా ఆమె రాత్రి 8.30 గంటలకే ఆఫీస్ బయటకు వెళ్లిందని తెలిపాడు. దీంతో తెలిసిన వారిని, బంధువులను ఆరా తీయగా ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో గురువారం తెల్లవారుజామున మాదాపూర్ ఫిర్యాదు చేశారు.ఉదయం 7 గంటల సమయంలో దుర్గం చెరువు నీటిపై యువతి మృతదేహం తేలియాడుతుండడంతో స్థానికులు గమనించి మాదాపూర్ సమాచారం అందించారు.

## ఫుట్ పాత్ అక్రమణలు తొలగింపు

### ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు







**ఖమ్మం, నవభూమి, జూన్ 19** :నగరంలోని పలు కీలకమైన రహదారుల్లో ట్రాఫిక్ కు అంతరాయం, పాదచారులకు అసౌకర్యం కలిగించేలా ఫుట్ పాత్ లపై ఏర్పాటు చేసిన ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు గురువారం తొలగించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. కమన్ బజార్, కస్బాబజార్, పాత బస్టాండు రోడ్డులో కిలోమీటర్ల మేర ఫుట్ పాత్ ల మీద చిరు వ్యాపారాలు, వ్యాపార సముదాయాలు, టిఫిన్ సెంటర్లు, టీ స్టాళ్లు, పండ్ల వ్యాపారాలు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండడంతో పాటు వాహనాలు పార్క్ చేస్తుండడంతో ప్రజలు, వాహనదారులకు ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు గుర్తించిన ఇటీవల వ్యాపారులకు పలు సూచనలు చేశామని తెలిపారు. నగరంలో పెరుగుతున్న రద్దీ దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి .. ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా స్దానిక వ్యాపారులు ట్రాఫిక్ పోలీసులకు సహకారించాలని సూచించారు.

## పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**తిరుమలాయపాలెం నవ భూమి జూన్ 18:**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పలు గ్రామాలలో ఇటీవల కాలంలో మృతిచెందిన వ్యక్తుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున ఒక్కో కుటుంబాలకి. రూ 10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ మండల మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ కాంగ్రెస్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి డైరెక్టర్ జడల నగేష్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ సిరిగద్దే ఉపేందర్ మాజీ ఎంపిటిసి గొల్ల లింగయ్య యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ షేక్ సైపుద్దిన్ రావూరి యాకోబ్రావ్ చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య గోపోజు నవీన్ షేక్ సలీం షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్‌కు సీపీఐ ఘన సన్మానం



**కూకట్‌పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) ఉపాధ్యక్షుడిగా బండి రమేష్ నియమితులైన సందర్భంగా ఆయనకు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) నేతలు ఘన సన్మానం చేశారు. గురువారం శ్రీశ్రీనగర్‌లోని సీపీఐ పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ నేతలు చారి, కృష్ణ, ఉమాదేవి తదితరులు బండి రమేష్‌కు శాలువా కప్పి, పూలమాల వేసి సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా రమేష్ సేవలు కొనసాగాలని కోరారు. ప్రజా సమస్యలపై పట్టు సాధించి, అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### బితంబూరు దయాకర్ రెడ్డి







**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 18:**గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ గృహాలను త్వరితగతిన నిర్మాణ పనులు చేయాలని పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి మరియు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్ అన్నారు గురువారం ఉదయం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో జరిగిన గ్రామపంచాయతీ కార్యదర్శుల ఇందిరమ్మ ఇండ్ల సమీక్ష సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల నివేదిక ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి వద్ద ఉండాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు ఉచిత ఇసుక సరఫరా పై అవగాహన కల్పించాలని అదేవిధంగా ఇంటి నిర్మాణం కోసం ముందస్తు పెట్టుబడి నిమిత్తం ఐకెపి ద్వారా రుణం ఇప్పించుటకు ఐకెపి సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రతి పంచాయతీ కార్యదర్శి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని లబ్ధిదారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు . అనంతరం తిరుమలాయపాలెం మండలం. కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి వైద్యశాలలో సిబ్బంది పనితీరు వసతులపై అడిగి తెలుసుకున్నారు . డాక్టర్ల వివరాలను అడిగి పనితీరును పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యం.పి.డి.ఓ. యస్.కె.సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ మిథున్ మరియు వివిధ గ్రామాల గ్రామపంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఈ ప్రాజెక్టు చేపట్టడం అన్యాయం: వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 19**:బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర గోదావరి -బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్ పై నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు హాజరై పార్టీ అధ్యక్షులు , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర మార్గ నిర్దేశనంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు బలమైన వాదన వినిపించారులిలిఈ ప్రాజెక్ట్ చేపట్టడం అక్రమం, అన్యాయం అని, దీనిని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.లిఈ ప్రాజెక్ట్ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ, దీనిని వెంటనే రద్దు పర్చాల్సిందిగా తెలంగాణ ప్రజల పక్షాన కేంద్రం ముందు రాష్ట్ర ప్రభుత్వం తన వాదనను గట్టిగా వినిపించాలని ఎంపీ వద్దిరాజు కోరారులిబీఆర్ఎస్ సలహాలు,సూచనలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోకుండా కేసీఆర్ పై రేవంత్ రెడ్డి నిందారోపణలకు దిగడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంపీ రవిచంద్ర సమావేశం నుంచి వాకౌట్ చేశారులిసమావేశంలో తాను మాట్లాడిన సారాంశాన్ని ఎంపీ వద్దిరాజు సచివాలయం మీడియా పాయింట్ విలేకరులకు వివరించారుఆంధ్ర ప్ర దేశ్ విభజన చట్టం ప్రకారం ఏదైనా ఒక రాష్ట్రం కొత్త ప్రాజెక్టును చేపట్టితే అపెక్స్ కౌన్సిల్లో ప్రాజెక్టు వివరాలను పెట్టి చర్చించి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇదే కారణం చూపించి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, తుమ్మిళ్ల, భక్త రామదాస్, దిండి వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి కేంద్ర జలశక్తి శాఖకు కృష్ణా గోదావరి బోర్డులకు ఫిర్యాదు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తూ అపెక్స్ కౌన్సిల్లో చర్చించకుండా పోలవరం బనకచర్ల ప్రాజెక్టు వంటి విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తోంది. కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖలు జారీ చేయడానికి సన్నాహాలు చేస్తోందని తెలిసింది. పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఎజెండాలో చర్చించడం జరిగింది. కేంద్ర జలశక్తి శాఖ కూడా ప్రాజెక్ట్ ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును ఆమోదించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసింది. నిజానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విభజన చట్టాన్ని ఉల్లంఘించి చేస్తున్న ఈ చర్యలను చర్చించడానికి కేంద్రం అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయకుండా ప్రాజెక్ట్ అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టడం శోచనీయం. వాస్తవానికి, ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును వెనక్కి పంపి, అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో చర్చించాల్సి ఉండేది. కాబట్టి వెంటనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర జలశక్తి శాఖకు సీఎం లేఖ రాయాలని కోరుతున్నాం. తెలంగాణ ప్రయోజనాలను దబ్బతీసే ఈ అంశాలపై త్వరలోనే ఖిలపక్ష ఢిల్లీకి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి పోలవరం బనకచర్ల ప్రాజెక్టు నిలిపివేయాలని ఏకవాక్యత తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలి. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులకు జాతీయ హెూదా కల్పించమని అడిగినా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డికి జాతీయ హెూదా కోరగా కేంద్రం మాత్రం పట్టించుకోలేదు. వరద జలాలపై ఆధారపడ్డ ఏపీ ప్రాజెక్ట్ కోసం అనుమతులతో పాటు నిధులను కూడా సమకూర్చుతోంది. బ్యాంకుల నుండి రుణాలు సేకరించడానికి పరిమితిని కూడా సడలించడానికి సిద్ధపడింది. తెలంగాణ ప్రాజెక్టులపై ఈ వివక్షను చూపిస్తున్న కేంద్రాన్ని నిలదీయాలని ఈ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. పై అంశాల సహకారం కోసం రాష్ట్రం నుండి ప్రతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు కృషి చేయాలని కోరుతున్నాం. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వం పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో పోరాటం చేయాలి.

# రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని పిల్లలకు పుస్తకాలు



**కూకట్‌పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి):** ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం కూకట్పల్లిలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు రాహుల్ సింగ్, మల్కాజ్‌గిరి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిట్టా సుశీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్‌పుత్, చున్ను పాషా, గోవింద్ గౌడ్, రమణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

- సమస్యల పరిష్కారంలో జాప్యం తగదులి
- టీడబ్ల్యూజేఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య
- విజయవంతంగా జనగామ జిల్లా మహాసభ

**హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి,జూన్ 19:**తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు నిర్వర్తించిన పాత్ర కీలకమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని అన్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం జనగామలోని గాయత్రి గార్డెన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అంఆందోళన చేస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పాలకుల పక్షం కాదని, ఈ సంఘం ఏ ఒక్క పత్రికకు,పార్టీకి అనుబంధం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని యూనియన్ సంస్థగా మార్చి తమ స్వప్రయోజనాల కోసం జేబు సంస్థగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు





మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జనగామ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. సన్నాహక కమిటీ కన్వీనర్ నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడితాడు బాపురావు,జనగామ జిల్లా కార్యదర్శి ఎనమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. లిటీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా కార్యవర్గం ఎన్నికలి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీలా నరేష్ బాబు (మెట్రో), ప్రధాన కార్యదర్శిగా చింతకింది కృష్ణమూర్తి (స్పాట్ వాయిస్), కోశాధికారిగా కూచన సుప్రీమ్ (టి ఛానల్ ), జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ (మన సాక్షి గొంతుక),గంగరబోయిన జానకి రాములు(దిశ), నాసగోని శ్రీనివాస్(ప్రజాదర్బార్), కార్యవర్గ సభ్యులుగా జాజాల బాలయ్య (తెలుగు ప్రభ), భాగిర్తి నరేష్ (ప్రజాదర్బార్ )వేముల నరసింగం (జ్యోతి), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా వల్లాల జగన్(స్టైలైన్),ఎనమల్ల సత్యనారాయణ(జనం సాక్షి), నారబోయిన గోపాల్ (జనం సాక్షి), ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గూడూరు లెనిన్ (ప్రజాజ్యోతి) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 19:**ప్రజాభవన్ లో పారిశుద్ధ్య కార్మికుల మధ్య సెలబ్రేషన్స్కార్మికులతో కలిసి కేక్ కట్ చేసిన ఉప ముఖ్యమంత్రివసహపంక్తి భోజనాలు రాహుల్ గాంధీని ఆశీర్వదించిన కార్మికులుమహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సందర్భంగా ఖైరతాబాద్ జోన్ కు చెందిన జీహెచ్ఎంసీ పారిశేద్ధ్య కార్మికులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ సీనియర్ నాయకుడు డాక్టర్ పి, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన కేక్ ను పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కట్ చేయడం విశేషం. అనంతరం కేక్ ను పారిశుద్ధ్య కార్మికులు మంజుల, కళావతిలకు స్వయంగా తినిపించారు. వారు కూడా ఉప ముఖ్యమంత్రికి కేక్ను అందించారు. కేక్ కటింగ్ అనంతరం కార్మికులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహపంక్తి భోజనాలు చేశారు. భోజనాలు చేసిన తరువాత.. కార్మికులంతా రాహుల్ గాంధీకి ఆశీర్వాదాలు తెలిపారు. నానమ్మ ఇందిరా గాంధీ, తండ్రి రాజీవ్ గాంధీలా దేశానికి ప్రధానిగా సేవలు అందించాలన్నారు.

## అల్వాల్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు





**ఆల్వాల్, నవ భూమి ప్రతినిధి, జూన్ 19:** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను అల్వాల్‌లోని మీసేవ సమీపంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా మరియు ఉత్సాహంగా గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎ బ్లాక్ అధ్యక్షుడు ఎన్. అశోక్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, ఉదయ్ కుమార్, భాస్కర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అన్ని కమిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, %ాజ% సెల్, %దీజ% సెల్, మైనారిటీ నాయకులు, %చీూఖ×% సభ్యులు మరియు వివిధ కాలనీల నివాసితులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ వేడుకలో విగ్రహానికి పూలమాలలు వేయడం, కేక్ కట్ చేయడం, స్వీట్లు పంపిణీ చేయడం మరియు శ్రీ రాహుల్ గాంధీ దార్శనిక నాయకత్వం మరియు ఆదర్శాలను ప్రతిధ్వనించే ఉత్సాహభరితమైన నినాదాలు ఉన్నాయి.ఈ కార్యక్రమం కాంగ్రెస్ కార్యకర్తల ఐక్యత, నిబద్ధత మరియు అంకితభావానికి నిజమైన ప్రతిబింబం, ఆయన నాయకత్వం మరియు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ద్వారా ప్రేరణ పొంది ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు సాగాలని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ కోరారు.

## నియోజకవర్గ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన బండి రమేష్



**కూకట్‌పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మను చౌదరిని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి కలిసి బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలమాల వేసి కలెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. కలెక్టర్‌తో సమావేశం సందర్భంగా బండి రమేష్ కూకట్పల్లి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ప్రస్తావించారు. వాటి పరిష్కారం కోసం అవసరమైన సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం నుంచి వెంటనే అందించాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విప్ వివేకానంద్‌కు పలు ఆహ్వానాలు, వినతుల సమర్పణ





**కుత్బుల్లాపూర్ - జూన్ 19:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. ప్రజా సంక్షేమమే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని, నియోజకవర్గ ప్రజలు ఏ సమస్యలున్నా తనను కలవవచ్చని అన్నారు.

# మూసాపేటలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా





కూకట్ పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి) : ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీ 55వ జన్మ దినాన్ని పురస్కరించుకుని బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేటలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తూము సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొత్తగా నియమితులైన ఇందిరమ్మ కమిటీ సభ్యులు సతీష్ గౌడ్, శ్రీనివాస్, తోటరాజును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ వేడుకలో బ్లాక్ ప్రెసిడెంట్లు నాగిరెడ్డి, తూము వేణు, మార్కెటింగ్ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, శ్రీకాంత్ గౌడ్, జీవిఆర్, తూము వినయ్ కుమార్, జిట్టా సునీల్ యాదవ్, యూత్ ప్రెసిడెంట్ సలీం, గోవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎన్.ఎస్. నారాయణ, కర్క పెంటయ్య, ఎల్లేష్ యాదవ్, వెంకటేష్ యాదవ్, చున్ను పాషా, మల్లేష్ యాదవ్, ఆనంద్, కుమార్ యాదవ్, నరసింహా యాదవ్, కర్క నర్సింగ్, అవినాష్, టింకు, సాయి, యాకన్న, రాజు, గణేష్ యాదవ్, కల్పన, కర్రెమ్మ, స్వరూప, జయమ్మ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# బాలానగర్ డివిజన్‌లో బండి రమేష్ విస్తృత పర్యటన

## ■ పలు సమస్యలపై స్థానికుల వినతి



కూకట్‌పల్లి, జూన్ 19, (నవభూమి ప్రతినిధి) : టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం నియోజకవర్గం లోని సమస్యల పరిష్కారార్థం విస్తృతంగా పర్యటించారు. బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ ఎన్టీఆర్ నగర్లో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇక్కడ కొత్తగా నిర్మించిన ఈద్గాలో సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ముస్లింల వినతి మేరకు ఇక్కడ ఈద్గాలో బోరు తవ్వించడం గదులకు నవీకరణ చేయడం జరిగింది. స్థానిక బస్తీల్లో రహదారులు, కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు రమేష్ దృష్టికితీసుకు రాగా అప్పటికప్పుడే సంబంధిత



అధికారులతో మాట్లాడి ఆ రహదారులకు ఎస్టిమేషన్ వేయడం జరిగింది. పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని రమేష్ ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, బాల నరసింహ,పప్పు హుస్సే న్, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్ రెడ్డి, హర్షత్ సోను, జమ్మూ, నరేష్, ఆర్ సురేందర్, సలీం, శంకర్ గౌడ్, అనిల్, వహజ్,నాయకులు మరియు కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ప్రారంభించండి



హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 19:హైదరాబాద్: రాష్ట్రంలో వీఎఫ్ఎక్స్, గేమింగ్, ఆడియో విజువల్స్ రంగాలకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన నివాసంలో కేంద్ర మంత్రి జయంత్ చౌదరి ఆదివారం సమావేశమయ్యారు. ఐటీఐ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. తాము ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేసి.. దానిని ఐటీఐలను అనుసంధానిస్తామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రిని కేంద్ర మంత్రి అభినందించారు. జాతీయ నైపుణ్య శిక్షణ కింద యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఐటీఐలన్నింటికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని కేంద్ర మంత్రి సీఎంను కోరారు. ఐటీఐల్లో సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం వెంటనే అధికారులను ఆదేశించారు. ఆధునిక పరిశ్రమ అవసరాలకు తగినట్లు కాలానుగుణంగా ఐటీఐల్లో సిలబస్‌ను అప్‌గ్రేడ్ చేయాలని.. ఇందుకోసం ప్రత్యేక కమిటీ నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎంవో పరిశ్రమలు, పెట్టుబడుల విభాగం సీఈవో జయేశ్ రంజన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా పేదలకు పండ్ల పంపిణీ



హైదరాబాద్ నవ భూమి ప్రతినిధి జూన్ 19:రాహుల్ గాంధీ జన్మదిన పురస్కరించుకొని పేదలకు చింతల బస్తి రామలీల గ్రామంలో రామలీల మైదాన్ గ్రౌండ్లో కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ ఫస్సి హుస్సేన్ పేద ప్రజలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సుధాకర్ దయా శ్రీకాంత్ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ బాబు ప్రత్యేక పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షకుడు ఎమ్మెల్యే కెపి వివేకానంద్: కార్పొరేటర్ జగన్

కుత్బుల్లాపూర్ - జూన్ 19:(నవభూమి ప్రతినిధి)నియోజకవర్గ పరిధి 126- జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ కు చెందిన బి.శ్రీనివాస్(37) తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతుండగా, మెరుగైన వైద్య చికిత్స కోసం వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద్ ని సంప్రదించారు. ప్రజా సంక్షేమాన్ని ప్రథమ ప్రాముఖ్యతనిచ్చే ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎం ఆర్ఎఫ్ రూ.2 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించగా, ఈరోజు స్థానిక కార్పొరేటర్ జగన్ ఎల్.ఓ.సి.చెక్కును లబ్ధిదారుడు బి.శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు చింతల్ లోని ఎమ్మెల్యే గ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య రక్షకులు, మన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు అని, అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు పాపులు గౌడ్, సాజిద్, మైముద్, ఆజమ్, మద్ది శ్రీనివాస్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బండి పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

కూకట్ పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి): ఏఐసీసీ నాయకుడు రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మూసాపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, జ్యోతి, రమణ, గోవింద్, శ్రావణ్, కామినేని వాసు, నాగమణి, నజీర్ తదితరులు పాల్గొని రాహుల్ గాంధీ పట్ల తమ అభిమానాన్ని తెలియజేశారు.



# ఎన్‌టీయూహెచ్‌లో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

## ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్



కూకట్ పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి) : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్) ప్రాంగణంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నెహ్రూ విగ్రహం వద్ద భారీ సంఖ్యలో హాజరై కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ పట్ల తమ అభిమానాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ తో పాటు జేపీసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఎన్ఎస్‌యూఐ సీనియర్ నేత సన్నీ ఇమ్మనుయేల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ, దేశానికి రాహుల్ గాంధీ చేస్తున్న సేవలు మరువలేనివని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఆయన నాయకత్వం భవిష్యత్ భారతానికి అవసరమని తెలిపారు. ఆయనలో ఉన్న త్యాగస్ఫూర్తి, నైతికత యువతకు ఆదర్శంగా నిలుస్తోందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నేతలు రాంచరణ్, ఆదర్శ్, సలీమ్, అభిషేక్, నవీన్ నాయక్, రాహుల్ నాయక్, లక్ష్మణ్, విష్ణు, ప్రకాష్, చక్రి, భార్గవ్, వేణు, చేతన్, పవన్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో కాన్వెర్ నిర్మాణ అనుమతులు రద్దు చేయాలి:ఆకుల సతీష్ టీమ్







**కుత్బుల్లాపూర్ - జూన్ 19:(నవభూమి ప్రతినిధి):** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ సాయి నగర్ కమాన్ అనుకొని సర్వేనెంబర్ 141 ప్రైవేట్ ల్యాండ్ లో భూమి చూపిస్తూ సర్వేనెంబర్ 142 ప్రభుత్వ భూమి యుఎల్సి 6.5 గుంటలు ఆక్రమించుకొని అక్రమా అనుమతులు పొందడమే, కాకుండా నిర్మాణ అనుమతులు రద్దు చేయడమే కాకుండా కాన్వెర్ నిర్మాణ సంస్థ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రభుత్వ భూములో అనుమతులు ఇచ్చిన 2023 మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కార్పొరేషన్ మేనేజర్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ 2023లో టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా సర్వే నెంబరు 141 చూపిస్తూ2280 %ంన ఎం% విస్తీర్ణంలో %+%ం5 అంతస్తుల భవన్ నిర్మాణానికి నిబంధనలకు విరుద్ధంగా మాన్యువల్ అనుమతులు ఇవ్వడం జరిగింది. కానీ నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో సర్వే నెంబర్ 142 ప్రభుత్వ భూముల్లో దాదాపు 10 కోట్ల విలువైన 800 గజాల స్థలమాక్రమించుకొని నిర్మాణంపై నవంబర్లోనే ఫిర్యాదు చేయడం జరిగింది, మా ఫిర్యాదు మేరకు సర్వే చేసిన రెవెన్యూ అధికారులు %ఎశీఅటవతీ% డెవలపర్ కన్స్ట్రక్షన్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతం నందు సర్వేనెంబర్142 రావడమే కాకుండా ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని అనుమతులు లేకుండా నిర్మాణంపై బాచుపల్లి ఎమ్మార్వో పోల్ సింగ్ కాన్ఫెర్ డెవలపర్స్ కన్స్ట్రక్షన్ అనుమతులు రద్దు చేయాలని మున్సిపల్ కమిషనర్ కి లేఖ రాయడం జరిగింది. కంపేర్ కన్స్ట్రక్షన్ సంస్థ నిర్మాణం పనులు రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారని హైకోర్టును (%బొ%:7828/2025) ఆశ్రయించారు హైకోర్టు కూడా తీర్పు నందు స్పష్టంగా నిర్మాణంలో మరియు సర్వే నెంబర్ల/చిన్న అనుమతుల ప్రకారం నిర్మాణంలో ఏమైనా అవకతవకలు ఉంటే మున్సిపల్ కమిషనర్(%తీవంజూశీఅవత్%)చర్యలు తీసుకోవచ్చని స్పష్టంగా తెలుస్తున్న రెండు నెలలు గడిచిన మున్సిపల్ కమిషనర్ ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా ఆక్రమించుకొని కాన్ఫర్ డెవలపర్స్ నిర్మాణం చేస్తున్నారని, అనుమతులు రద్దు చేయాలని బాచుపల్లి ఎమ్మార్వో పూర్తి నివేదిక (26/5/2025) మున్సిపల్ కమిషనర్ కి సమర్పించిన ఇప్పటివరకు అనుమతులు రద్దు చేయకపోవడంలో ఆంతర్యమేమిటో నిజాంపేట్ కమిషనర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కన్ఫెర్ డెవలపర్స్ నిర్మాణంలో ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేస్తున్నారు కాబట్టి తక్షణమే అనుమతులు రద్దు చేయడమే కాకుండా నిర్మాణ సంస్థ పై క్రిమినల్ కేసు నమోదు చేసి ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, ముఖేష్, ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అదృశ్యమైన వెంకటేష్ ఆచూకీ కోసం గాలింపు



**కూకట్ పల్లి, జూన్19(నవభూమి ప్రతినిధి):** ఎల్లమ్మబండ గణేష్ నగర్‌లో నివాసం ఉంటున్న వడ్డే వెంకటేష్ (48) అనే వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల కథనం ప్రకారం%ొ% మహబూబ్‌నగర్ జిల్లా సక్కిరెడ్డిపల్లికి చెందిన వెంకటేష్, పద్మ దంపతులు ఎల్లమ్మబండ గణేష్‌నగర్‌లో కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. ఈ నెల 4వ తేదీ ఉదయం పద్మ కూలీ పనికి వెళ్లిన సమయంలో వెంకటేష్ ఇంట్లో ఉన్నాడు. సాయంత్రం తిరిగి వచ్చిన ఆమె, అతను ఇంట్లో కనిపించకపోవడంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చిందని తెలిపింది.వెంకటేష్ గతంలో కూడా తన స్వగ్రామమైన సక్కిరెడ్డిపల్లికి వెళ్తూ వస్తూ ఉండేవాడని తెలిపారు.

అయితే ఈసారి అక్కడికి కూడా వెళ్లలేదని, అక్కడ పరిచయాలు ఉన్న వారితో మాట్లాడగా ఎటువంటి సమాచారం లేదని తెలిసింది. కుటుంబ సభ్యులు, సన్నిహితులు పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ అతని ఆచూకీ లభించలేదని పద్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంకటేష్‌కు గతంలో నుంచి పెరాలసిస్ ఉండి, నత్తిగా మాట్లాడేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన్ని ఎక్కడైనా గమనించినవారు వెంటనే సమాచారం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. సంప్రదించాల్సిన నెంబర్లు: 9059402231 / 9392543869

# ఎస్ఎస్ టాపర్స్‌కు సన్మానం- సిల్వర్ మోడల్స్ అందజేస్తాం

**కుత్బుల్లాపూర్ - జూన్ 19:(నవభూమి ప్రతినిధి)**డివిజన్ లోనీ శ్రీనివాస న కమ్యూనిటీ హల్వి జడ్ పిహెచ్ విద్యార్థుల 2024-25 , టాపర్స్ అరుగురికి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మానం కార్యక్రమం శ్రీమతి జెమిని కుమారి ,ఎంఇఓల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడినది ఈ కార్యక్ర ̆మానికి ముఖ్య అతిథి , మల్లేష్ , హెచ్ఓఫిఎస్ జీడీమెట్ల విచ్చేసి విద్యార్థు లను ఎంతో చక్కటి సందేశం తో భవిష్యత్తును పొందేలా కృషిచేయాలనీ సూచించారు. హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ప్రెసిడెంట్ తుటే విజయ్ కుమార్ దాత అయినా విరేంద్రాసింగ్ రాథోర్ సహకారంతో విద్యార్థులకు ఈ కార్యక్రమంలో స్వీల్వర్ మోడల్స్ ఇచ్చారు. స్థానిక సామాజిక కార్యకర్త , పాఠశాలకు ప్రముఖ దాత , మల్లేష్ గ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ మెంబెర్ సాజిద్ ఉపాధ్యాయులు నాగమణి , రాజమణి . జగదీష్, సుధాకర్ , శ్రీశైలం పదోవ తరగతి విద్యార్థులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నార.



# దుండిగల్‌లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై ప్రత్యేక బృందాల దాడులు





**కుత్బుల్లాపూర్ - జూన్ 19:(నవభూమి ప్రతినిధి)**సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ లో భాగంగా, దుంది గల్ మున్సిపల్ పరిధిలో స్పెషల్ టీంలను ఏర్పాటు చేసారు, ముఖ్యంగా సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడే, కిరాణా షాపులు, హొటల్స్ , చికెన్ మటన్ దుకాణాలపై రైడ్ చేసి సింగల్ యూస్ ప్లాస్టిక్ అమ్మేవారికి పెనాల్టీ విధించడం జరిగింది, అదేవిధంగా ప్లాస్టిక్ బదులు అందరూ జూటు బ్యాగులు చేతి కర్ర సంచులు వాడాలని సూచించినారు, ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ కే అంజయ్య , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, వార్డ్ ఆఫీసర్లు, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఆశయసాధనకై యువకులు కృషి చేయాలి



**కుత్బుల్లాపూర్ - జూన్ 19:(నవభూమి ప్రతినిధి)**బిజెపి పాలనలో దేశ ప్రజల పక్షాన నిలబడి పోరాడే నాయకుడుబావి భారత ప్రధాని కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన శుభాకాంక్షలు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్య గౌడ్జదిరిగుట్ట కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ వరమ్మ క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్యగౌడ్ మాట్లాడుతూ భారత ప్రజల ఆశాజ్యోతి కాంగ్రెస్ అగ్ర నేత పార్లమెంట్ సభ్యులు భావి భారత భారతదేశ ప్రధాని రాహుల్ గాంధీ, జన్మదినం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని భారతదేశం కోసం భారతదేశ లౌకిక ప్రజాసమ్యాన్ని కాపాడుటకు దేశ ప్రజల కోసం బలిదానమైన కుటుంబమని అన్నారు దేశవ్యాప్తంగా కుల గణను జరపాలని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ %శీ% రేవంత్ రెడ్డి నాయకత్వం రాహుల్ గాంధీ ఆదేశాల ప్రకారం కులగ నాను జరిపి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దేశానికి ఆదర్శవంతుడని అన్నారు నియంత బిజెపి వికృత పాలనలో దేశ ప్రజల పక్షాన నిలబడి ఒక్కడై పోరాటం చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ, వారి ఆశయ సాధన కోసం మనమందరము కలిసి పనిచేయాలని కార్యకర్తలనుకోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ కూడా వరమ్మ రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ ఉపాధ్యక్షులు ఏం జనార్ధన్ మహిళా కాంగ్రెస్ నాయకులు జైమంగ సుశీల జయమ్మ సులోచన లక్ష్మి మైనార్టీ నాయకులు అఫ్సర్ పాష,డి యాదగిరి మల్లారెడ్డి తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన జరుపుకున్నారు.

# మహిళపై దాడి కేసులో ట్విస్ట్

**బంజారాహిల్స్-నవభూమి:** ఆవేశంలో కోడలు మీద కత్తితో దాడికి పాల్పడిన మామ.. వృద్ధుడైన తన తండ్రిని జైలుకు పంపించడం ఇష్టంలేక భార్యను బతిమాలి తనపై నెపం వేసుకున్న భర్త.. తండ్రే మద్యం మత్తులో గొడవపడి తల్లిమీద కత్తితో దాడి చేశారంటూ సాక్ష్యం చెప్పిన కొడుకులు.. పోలీసుల విచారణలో అసలు విషయం బయటకు రావడంతో కోడలిపై కత్తితో దాడిచేసిన మామతో పాటు సాక్ష్యాలను తారుమారు చేసిన కొడుకు కటకటాలపాలయ్యారు.

## దుండిగల్ బీజేపీ ఆధ్వర్యంలో 'సంకల్ప సభ' కరపత్రం ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్ - జూన్ 19:(నవభూమి ప్రతినిధి)**దుండిగల్ మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన సికింద్రాబాద్ సిక్ విలేజ్ ఇంపీరియల్ గార్డెన్ లో 22 వ నుండి నిర్వహించే సంకల్ప సభ కరపత్రం విడుదల చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి

మల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్రం లో నరేంద్ర మోడీగారి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేయనుకున్న సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ, ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది కావున కుల మత ప్రాంతాలకు అతీతంగా ఈయొక్క కార్యక్రమానికి విచ్చేసి నరేంద్ర మోడీ పాలన సాధించిన ఎన్నో గొప్ప విజయాలు తెలంగాణ ప్రజనీకానికి తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేష్వర్, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి శ్యామ్ రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి భానుగౌడ్ సీనియర్ నాయకులు ఏ మల్లేష్ యాదవ్,ఆకుల మల్లేష్, ఆర్ నర్సింహా చారీ, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్- జూన్ 19:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాం పేట్అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అద్వర్యంలో నిర్వహించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి .ఈ కార్యక్రమాంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డివిజన్ నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ఆశయసాధనకై యువత ఉద్యమించాలి



**కుత్బుల్లాపూర్ - జూన్ 19:(నవభూమి ప్రతినిధి)** నేషనల్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు,మన ప్రియతమ నేత,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఈరోజు బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఎం సి అధ్యక్షులు శ్రీ కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం పార్టీ డెవలప్మెంట్ కు కొరకు సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## దేశంలో తొలిసారిగా స్పైన బిఫిడా బాధితురాలికి సీకోస్టోమీ నిర్వహించిన అంకురా హాస్పిటల్

### క్లినికల్ ఇన్నోవేషన్‌తో వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించిన మినిమల్ ఇన్వేసివ్ శస్త్రచికిత్స



**హైదరాబాద్, జూన్ 19(నవభూమి):** అంకురా హాస్పిటల్, బంజారాహిల్స్, న్యూరో గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యంలో ఒక ప్రధాన మైలురాయిగా నిలిచే విధంగా, స్పైన బిఫిడా వంటి జన్మతః నర సంబంధిత సమస్యతో జన్మించిన 32 ఏళ్ల మహిళకు అత్యాధునిక, మినిమల్ ఇన్వేసివ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఈ సమస్య వలన ఆమె జన్మతఃనే తీవ్రమైన పేగు మరియు మూత్ర సంబంధిత లోపాలతో బాధపడుతోంది. ఈ మహిళ ఒక పూర్తి సమయ ఉద్యోగిగా ఉండగా, గతంలో చేసిన అన్‌టిగ్రేడ్ కాంటినెన్స్ ఎనీమా (%ూజజు%) అనే శస్త్రచికిత్స విఫలమవడంతో, పేగు శుభ్రత కోసం ఆమె తల్లిదండ్రులపై ఆధారపడాల్సి వచ్చేది. దీన్ని అధిగమించేందుకు, ఆమె లిఅంకురా హాస్పిటల్‌లో పీడియాట్రిక్ సర్జరీ మరియు పీడియాట్రిక్ యూరాలజీ విభాగం చీఫ్ సర్జన్ డాక్టర్ వీవీఎస్ చంద్రశేఖరంలి గారిని సంప్రదించారు.

వివరమైన మూల్యాంకనం అనంతరం, డాక్టర్లు భారత్‌లో తొలిసారి అమలు చేస్తున్న ఒక వినూత్న, మినిమల్ ఇన్వేసివ్ విధానాన్ని సిఫార్సు చేశారు. ఇ పద్ధతిలో, సంపూర్ణ శస్త్రచికిత్స అవసరం లేకుండా, కేవలం కోలోనోస్కోపిక్ మార్గంలో సీకమ్ (మూత్రాశయానికి సమీపంలోని పెద్దపేగు భాగం)లో %ూజు+% (పెర్క్యూటేనియస్ ఎండోస్కోపిక్ గాస్ట్రోస్టోమీ) ట్యూబ్‌ను అమర్చడం జరిగింది."ఈ కోలోనోస్కోపిక్ సీకోస్టోమీ పద్ధతి సాంకేతికంగా క్లిష్టమైనది, ఆమెకు గతంలో జరిగిన శస్త్రచికిత్సల వల్ల ఏర్పడిన సంధానాల కారణంగా ఇది మరింత కష్టతరమైంది," అని ఈ శస్త్రచికిత్సను నిర్వహించిన లిఅంకురా హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ %-% పీడియాట్రిక్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు మరియు హెపటోలాజిస్టు డా. పరిజాత్ రామ్ త్రిపాఠి గారు వివరించారులి. ప్రొసీజర్ తర్వాత కేవలం 24 గంటల్లో, ట్యూబ్ ద్వారా సెలైన్ ఫ్లష్ ఇవ్వడంతో సహజంగా మలవిసర్జన జరగింది. ఇది ఆ మహిళకు జీవితంలో తొలిసారిగా స్వతంత్రంగా అనుభవించిన మలవిసర్జన. ఆమెకు ఏ విధమైన నొప్పి లేకుండా, నెమ్మదిగా కోలుకొని మరుసటి రోజే డిశ్చార్జ్ చేయబడింది.ఈ విజయవంతమైన కేసులో %ూ% బృందం సహకారాన్ని గుర్తుచేస్తూ, డా. త్రిపాఠి గారు అభినందనలతోపాటు భవిష్యత్తులో ఇదే విధంగా మరెన్నో రోగులకు ఈ పరిష్కారం ఉపయోగపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.అంకురా హాస్పిటల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా. కృష్ణప్రసాద్ వున్నం గారు పేర్కొన్నారులి, "అంకురాలో మేము కేవలం సంప్రదాయ వైద్యం వరకు మాత్రమే పరిమితం కాకుండా, స్నేహపూర్వకతతో కూడిన ఆధునిక వైద్య పరిష్కారాల ద్వారా జీవితాలను మార్చాలని కృషి చేస్తున్నాం.

## హైదరాబాద్‌లో 3,169 కోట్ల విలువైన ది కాస్కేడ్స్ నియోపోలిస్ మెగా ప్రాజెక్ట్ ప్రారంభం



**హైదరాబాద్, జూన్ 19, (నవభూమి):** జీహెచ్ఆర్ ఇన్‌ఫ్రా, లక్ష్మీ ఇన్‌ఫ్రా, అర్బన్‌బ్లాక్స్ రియాలిటీల ఉమ్మడి భాగస్వామ్య సంస్థ జీహెచ్ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్‌పి హైదరాబాద్‌లో "ది కాస్కేడ్స్ నియోపోలిస్" పేరిట ?3,169 కోట్ల లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. 63 అంతస్తుల ఐదు టవర్లుగా, 217 మీటర్ల ఎత్తుతో రూపొందుతున్న ఈ ప్రతిష్ఠాత్మక నిర్మాణం 2030 నాటికి పూర్తి చేయనున్నట్లు ప్రకటించారు. 7.34 ఎకరాల్లో విస్తరించిన ఈ ప్రాజెక్ట్‌లో 1,189 అపార్ట్‌మెంట్లు, 10 ట్రిపుల్ పెంట్‌హౌస్‌లు, 7-అంతస్తుల సౌకర్య కాంప్లెక్స్, 50,000 చదరపు అడుగుల క్లబ్‌హౌస్, స్కై లాంజ్, ఇన్ఫినిటీ పూల్, హెలిప్యాడ్లు, స్కై బ్రిడ్జిలు ఉంటాయి. యుహెచ్ఏ లండన్, కూపర్స్ హిల్ (సింగపూర్), బురో హాపోల్డ్ (యుకె) వంటి ప్రపంచ స్థాయి డిజైన్ కన్సల్టెంట్లు దీన్ని రూపకల్పన చేశారు. స్మార్ట్ హోమ్ ఆటోమేషన్, పర్యావరణ అనుకూలత, విలాసవంతమైన జీవనశైలి లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్ రూపొందించబడింది. వర్షపు నీటి సంరక్షణ, సౌర శక్తి వినియోగం, గాలి శుద్దీకరణ వ్యవస్థలతో పర్యావరణ హితానికి ప్రాధాన్యత ఇచ్చారు. వెల్, ఐజీబీసీ ప్లాటినం ప్రీ-సర్టిఫికేషన్‌లకు అర్హత సాధించాలన్నది లక్ష్యంగా ఉంది.ఎస్‌బీఐ నుంచి రూ. 900 కోట్ల నిధులతో, అన్ని చట్టపరమైన అనుమతులతో, సమయపాలనతో, విశ్వసనీయతతో అభివృద్ధి చేస్తామని భాగస్వాములు శ్రీ కార్తీష్ రెడ్డి, లక్ష్మీ నారాయణ జి, శరత్ వి తెలిపారు. "ఇది జీవనానికి మించిన అనుభూతిని అందించేందుకు రూపొందించబడింది" అని వారు వ్యాఖ్యానించారు.

## మేడ్చల్ రైతులకు రైతు భరోసా నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి

### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



**మేడ్చల్ - (నవభూమి బ్యూరో):**మేడ్చల్ జిల్లా రైతులకు రైతు భరోసా నిధులు రావడంలేదని, మేడ్చల్ రైతులకు సైతం రైతు భరోసా నిధులు ఇవ్వాలని కోరుతూ పి ఎసి ఎస్ చైర్మన్లు, ఎఫ్ ఎ సి ఎస్ చైర్మన్లు జిల్లా కలెక్టర్ కు, జిల్లా వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను ఇతర ప్రాంతాల రైతుల అకౌంట్లో వేస్తున్నారు కానీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఏ ఒక్క రైతు అకౌంట్లో రైతు భరోసా నిధులను జమ కావడంలేదని పి ఎ సి ఎస్, ఎఫ్ ఎసి ఎస్ చైర్మన్లు ఆరోపించారు. ప్రతి జిల్లాలో రెండు విడతలు రైతు భరోసా నిధులు విడుదల చేశారని, మేడ్చల్ జిల్లాలో మాత్రం ఒక్కసారి కూడా రైతు భరోసా నిధులు జమకాలేదని తెలిపారు. అంతేకాకుండా గతంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం సగం రైతుల రుణమాఫీ చేసి మిగతా సగం రైతుల యొక్క రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. మిగిలిన రైతులను పూర్తిగా రుణమాఫీ చేయాలని కోరారు. మేడ్చల్ జిల్లాలో వరి ధాన్యం పండించలేరా..మేడ్చల్ జిల్లాలో రైతులు లేరా మేడ్చల్ జిల్లా తెలంగాణలో లేదా... ఎందుకు ఇంత పక్షపాతం అంటూ ప్రశ్నించారు. గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్లమెంట్ సభ్యులుగా గెలిపించిన ప్రజలు అదే ఈ రోజు మిమ్మల్ని పీసీసీ ప్రెసిడెంట్ స్థాయికి ముఖ్యమంత్రి స్థాయికి తీసుకెళ్లడం జరిగింది, ఆ స్థాయికి తీసుకెళ్లిన మేడ్చల్ మల్కాజ్గిరి రైతులను మరిచిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను గుర్తుపెట్టుకుని ప్రతి ఒక్క రైతు అకౌంట్లో రైతు భరోసా వెయ్యాలని పార్టీలకు అతీతంగా రైతుల తరఫున కోరుతున్నామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో రైతుల్లో అకౌంట్లో డబ్బులు వెయ్యని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని పిఏసిఎస్ షామీర్పేట్ చైర్మన్ మధుకర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ డబ్బిల్ పూర్ సురేష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ,బోరంపేట్ బాల్ రెడ్డి,పి ఎస్ ఏ చైర్మన్ మేడ్చల్ రందీప్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ కీసర ప్రభాకర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్,పూడూరు చైర్మన్ సుధాకర్ రెడ్డి తెలిపారు.

# మేడ్చల్ మల్కాజ్‌గిరి నూతన కలెక్టర్‌కు కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు









**మేడ్చల్:(నవభూమి బ్యూరో )**మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గా మను చౌదరి నూతనంగా నియమితులైన సందర్భంగా ఈ రోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే. సుధీర్ రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్ , మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ , ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసి రోడ్డు పనులకు శంకుస్థాపన




**మేడ్చల్- జూన్ 19:(నవభూమి ప్రతినిధి)**మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 4వ వార్డులో కిష్టాపూర్ లోని వీకర్ సెక్షన్ కాలనీ, అర్చన కాలనీలో రూ.37.50 లక్షల సిఅండ్ఐజిఆర్ఎస్ నిధులతో నూతనంగా నిర్మించనున్న పలు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ త్రిసభ్య కమిటీ సభ్యులు రెడ్డంగారి నవీన్ రెడ్డి, మేడ్చల్ పురపాలక మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, మేడ్చల్ పురపాలక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. కిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీలో రూ.16 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్లు అర్చన కాలనీలో రూ.16.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులు, కిష్టాపూర్ గ్రామ పరిధిలో రూ.4.75 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మాణ పనులు నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో పూడూరు ఎఫ్ఎసిఎస్ డైరెక్టర్ వేముల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తొంట యాదయ్య, ప్రభు, తొంట సుధాకర్, అర్చన కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ చారి, కాలనీవాసులు కమలాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గంగయ్య, విష్ణువర్ధన్ రెడ్డి,హనుమంతరెడ్డి,సత్యనారాయణ, మల్లారెడ్డి, వేముల రంజిత్ రెడ్డి తదితరులు.

# శంషాబాద్‌లో స్పైస్‌జెట్ విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

**శంషాబాద్-నవభూమి:** శంషాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న స్పైస్‌జెట్ విమానం (ఎస్‌జీ-2696)లో సాంకేతిక లోపం తలెత్తడంతో విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. జీఎంఆర్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. 80 మంది ప్రయాణికులతో గురవారం ఉదయం 6.20 గంటలకు తిరుపతి బయలుదేరిన కొద్దిసేపటికే విమానం వెనక భాగంలోని బ్యాగులున్న ప్రదేశంలో సాంకేతిక లోపాన్ని గుర్తించిన గుర్తించిన పైలెట్లు వెంటనే ఏటీసీకి సమాచారం అందించారు.


# సృజనాత్మకతకు వేదిక లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్

**విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా పాఠ్య పుస్తకాల ముఖచిత్రాలు - మారిన తరగతులు, మెరుగైన భావనలు!**










**దిల్‌సుఖ్‌నగర్-నవభూమి:** లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్స్ దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ తమ పుస్తకాల కవర్ పేజీలు తామే డిజైన్ చేశారు. ప్రతి ముఖచిత్రం ఒక ప్రత్యేక కథను చెబుతుంది జ్ఞానం, ఊహ, వ్యక్తిత్వం మేళవిన కలల ప్రపంచాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, ఛైర్మన్ డా. లయన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ:"ఈరోజు మన పిల్లలకి కేవలం పాఠాలు నేర్పడం చాలదు, జీవితాన్ని రూపుదిద్దే నైపుణ్యాలు కూడా నేర్పించాలి. నేటి సమాజం కోసం కాదు రేపటి సమాజానికి సిద్ధం చేయాల్సిన అవసరం మనపై ఉంది. ఈ కాలానికి అవసరమైనది సమగ్ర విద్య, నైపుణ్యాభివృద్ధి విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, చిన్న పిల్లల్లోనే ఆలోచనశక్తి, ఊహాశక్తి, స్వీయ విశ్వాసం పెంచే దిశగా ఉండాల్సి పిల్లలు రూపొందించిన బుక్ కవర్ పేజీలు వాటికి ప్రత్యక్ష ఉదాహరణ. ప్రతి విద్యార్థి లోని కళాకారుడు, ఆలోచనకర్త, పరిశోధకుడు బయటకు వచ్చిన విధానం మనందరినీ ఆశ్చర్యపరిచింది. ఒక్కో పిల్లవాడి ముఖచిత్రం ఒ ఒక్కో రచనలా కనిపించింది.

ఇది సాక్షాత్తూ మన తరగతులను మ్యూజియంలా మార్చేసింది. ప్రత్యేక ధన్యవాదాలు: సృజనాత్మకతకు జీవం పోసిన మా పిల్లలు వారి ప్రతిభను ప్రోత్సహించిన తల్లిదండ్రుల్ని దిశానిర్దేశం చేసిన మా టీచర్లు మార్గదర్శకులకు మనఃపూర్వక ధన్యవాదాలు విద్య అంటే పాఠాలు మాత్రమే కాదు ప్రేరణ, ప్రయోగం, ప్రాముఖ్యత కూడా డా. గోపాల్ రెడ్డి అన్నారు:"మన బడుల్లో పిల్లలు కథలు చదవడమే కాదు ఇప్పుడు వాళ్లు తమ స్వంత కథలు సృష్టిస్తున్నారు. ఇది మార్పు యొక్క మొదటి అంకం. ఈ మార్పు అవసరం మన భవిష్యత్తు కోసం. లోటస్ లాప్ స్కూల్స్ లక్ష్యం: ప్రతి తరగతి గది అనేది విజ్ఞానం, కళ, ఆత్మవిశ్వాసం ముగ్గురి కలయికగా మారాల్సి విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించాల్సి నూతన విద్యావిధానాన్ని అనుసరిస్తూ, 21వ శతాబ్దపు సామాజిక, సాంకేతిక అవసరాలకు పిల్లల్ని సిద్ధం చేయాలి.

# ప్రతి కాలనీలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్ - జూన్ 19:(నవభూమి ప్రతినిధి)**నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, యాదవ సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు..



# ఘట్‌కేసర్‌లో 'వికసిత్ భారత్ సంకల్ప సభ'

**ఘట్కేసర్-నవభూమి:** ఘట్కేసర్ మున్సిపల్ పరిధి లో వికసిత్‌భారత్‌సంకల్పసభ లో భాగంగా 11 సంవత్సరాల నరేంద్ర మోదీ సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్పసభలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజి ఎంపీపీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏనుగుబిసుదర్శన్‌రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్, ఉపాధ్యక్షులు పోలుగూరం మహేందర్, పాడిగం వీరేశం, బిజెపి ప్రధాన కార్యదర్శులు చెల్లక శ్రీధర్, మంగు రాధిక, సీనియర్ నాయకులు పల్లె మధు, కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, అనిల్ గౌడ్, శ్రీనివాస రావు, కట్ట మధుసూదన్, సురేంద్ర, పల్లె ఆంజనేయులు, కిరణ్, మహిళా మోర్చ మాధవి, కవిత బూత్ అధ్యక్షులు మమతా శర్మ, పుష్ప మరియు కార్యకర్తలు పాల్గొన్నారుఈ యొక్క కార్యక్రమంలో భాగంగా "మా" కె నామ్ పే ఏక్ "పేడ్"లి మొక్కలు నాటారుకొమ్మిడి మహిపాల్ రెడ్డి మాట్లాడారు.



# స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలి

- ◆ ఎమ్మెల్యేను కలిసిన జలమండలి జనరల్ మేనేజర్లు
- ◆ నూతన జీఎంలకు శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 19:** జలమండలి అధికారులు జిహెచ్ఎంసితో సమన్వయం చేసుకుంటూ స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని డివిజన్లకు నూతనంగా నియమితులైన జలమండలి జనరల్ మేనేజర్లు ఎమ్మెల్యేను కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సివరేజ్ బోర్డ్ మాదాపూర్ డివిజన్ జనరల్ మేనేజర్ కృష్ణ, హఫీజ్ పేట్ డివిజన్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, కూకట్ పల్లి డివిజన్ జనరల్ మేనేజర్ హరి కృష్ణ గురువారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన జనరల్ మేనేజర్లకు పిఏసి చైర్మన్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను



వెంటనే పరిష్కరించాలని సూచించారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని చెప్పారు. జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ అధికారులకు తెలియచేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జలమండలి డీజీఎంలు శరత్ రెడ్డి, అమీరుద్దీన్, నాగప్రియ, నరేందర్ రెడ్డి, మేనేజర్లు శ్రీహరి, సునీత ఉన్నారు.

### జేఎన్‌టీయూహెచ్, జర్మన్ యూనివర్సిటీల మధ్య

# అంతర్జాతీయ డబుల్ డిగ్రీ ఒప్పందం

◆అంతర్జాతీయ విద్యా రంగంలో మరో కీలక ముందడుగు

◆జర్మన్ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిస్తుంది





**కూకట్‌పల్లి, జూన్ 19 (నవభూమి ప్రతినిధి) :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ అంతర్జాతీయ విద్యా రంగంలో మరో కీలక ముందడుగు వేసింది. ప్రముఖ జర్మన్ విశ్వవిద్యాలయాలైన నాలెడ్జ్ ఫౌండేషన్%-%రాయుట్లింగన్ విశ్వవిద్యాలయం, యూనివర్సిటీ ఆఫ్ కాసెల్ తో ప్రతిష్ఠాత్మక డబుల్ డిగ్రీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ మేరకు గురువారం జేఎన్టీయూ యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డేనియల్ గెయిగిస్, సీఈఓ కె ఎఫ్ రియాల్టిజెన్ యూనివర్సిటీ జర్మనీ, డా. డిర్క్ డాల్వాస్, డీన్ యూనివర్సిటీ ఆఫ్ కాసెల్ జర్మన్ యూనివర్సిటీ ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...

జర్మన్ విశ్వవిద్యాలయాలతో ఈ ఒప్పందం విద్యార్థులకు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిస్తుందన్నారు. సాంకేతికత, నైపుణ్యం, పరిశోధన, సంస్కృతుల మార్పిడి వంటి అనేక విభాగాల్లో ఇది మైలురాయిగా నిలవనుందన్నారు. రెండు దేశాల్లో విద్యా అనుభవంతో ద్యూయల్ డిగ్రీలు పొంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారని స్పష్టం చేశారు. అదేవిధంగా గ్లోబల్ కెరీర్ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులు భారతదేశంలో బీఎస్/బీటెక్ చదివిన అనంతరం, జర్మనీలో భాగస్వామ్య విశ్వవిద్యాలయంలో మాస్టర్ డిగ్రీ పూర్తిచేసే అవకాశాన్ని పొందనున్నారు. విద్య, పరిశోధన, సాంకేతిక నైపుణ్యాల విస్తరణతో పాటు, సాంస్కృతిక పరస్పర మార్పిడి అవకాశాలు కలుగనున్నాయని అధికారులు తెలిపారు. కె ఎఫ్ ఆర్ యు, రాయుట్లింగన్ విశ్వవిద్యాలయం రెండు విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం మూలంగా విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. ప్రొఫెషనల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌లో ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్ మాస్టర్ డిగ్రీ (5.5 ఏళ్ల ప్రోగ్రామ్)లతో పాటు అంతర్జాతీయ మాస్టర్ డిగ్రీ కోర్సులు పొందుపరిచారు. ఎఫ్ ఐ బి ఏ ఏ, ఏ సి క్యు యు ఐ ఎన్ వంటి అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రమాణాలు ఉంటాయి. ప్రాక్టికల్ ఓరియంటెడ్ లెర్నింగ్, వ్యక్తిగత మార్గదర్శనం, ప్లేస్‌మెంట్ సేవలు గలవు. రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ ఎనర్జీ, ఎఫిషియెన్సీలో మాస్టర్ ఆఫ్ సైన్స్, 4 సెమిస్టర్‌లు, 120 క్రెడిట్ పాయింట్లు, హైబ్రిడ్ మోడ్ బోధన, భారత్, జర్మనీ వేదికలపై తరగతులు ఉంటాయి. థీసిస్ పర్యవేక్షణ ఇద్దరు విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లతో నిర్వహించబడతాయి. యూనివర్సిటీ ఆఫ్ కాసెల్‌కు ట్యూషన్ ఫీజు చెల్లింపు ప్రతి క్రెడిట్‌కు 900 తిరిగి జేఎన్‌టీయూహెచ్‌కు చెందుతాయి. అయితే ఈ ఒప్పందం వలన పరిశోధన, ఇంటర్న్‌షిప్, ప్లేస్‌మెంట్లలో అవకాశాల విస్తరణ ఉంటుంది. ఈ ఒప్పందం ద్వారా జేఎన్‌టీయూహెచ్ విద్యార్థులకు గ్లోబల్ చదువు ద్వారాలు తెరుచుకుంటున్నాయి. అభ్యర్థులకు ఇది విశ్వవ్యాప్త కెరీర్‌ను సిద్ధం చేసే అవకాశంగా నిలవనుంది.

## పటాన్ చెరు రైతులకు రైతు భరోసా తక్షణమే విడుదల చేయండి

### మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్ చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో.. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసి.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్ పూర్, పటాన్ చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల.. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు..ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్ చెరు రైతాంగానికి శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.

## రైతు భరోసా నిధుల మంజూరుకు మంత్రి దామోదర్ రాజనర్సింహకి వినతి పత్రం



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి:** పటాన్ చెరు నియోజకవర్గంలోని రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది.దీనికి గాను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ కు పఠాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతిపత్రం అందచేశారు.ఈ యొక్క సమస్యను తీసుకెళ్లడంతో.. ఆయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ కి సమాచారం అడిగి తెలుసుకొనగా బొల్లారం మున్సిపాలిటీనీ జిహెచ్ఎంసి పరిధిలో కలిపే ప్రయత్నం ఉండటం చేత ఈ యొక్క రైతు భరోసా నిధులను నిలిపివేశారని తెలిపారు.

మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేస్తూ ఈ యొక్క రెండు రోజుల్లో వెంటనే ఈ యొక్క జిన్నారం, పటాన్ చెరు, మండలాల్లో రైతులకు రైతుబంధు నిధులు వారి యొక్క ఖాతాల్లో జమ కావాలని జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు ఇచ్చారు.

రైతుబంధు సమస్యపై వెంటనే స్పందించిన జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్‌లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

◆ జిహెచ్ఎంసి కార్మికులకు పండ్లు పంపిణీ

◆ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 19:** కాంగ్రెస్ ముఖ్య నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను టిపిసిసి ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం చందానగర్ లో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జిహెచ్ఎంసీ కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. తెలంగాణలోని మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి నిలువ నీడనిచ్చిందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్ల రఘుపతి రెడ్డి, శేరిలింగంపల్లి కో-ఆర్డినేటర్ మూగల రఘునందన్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల సంజీవ రెడ్డి, నాయకులు అనిల్ కుమార్ యాదవ్, వీరేందర్ గౌడ్, జి.సంగారెడ్డి, కొమరగోని సురేష్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, సౌందర్య రాజన్, సాజిద్ అలీ, పల్లె వెంకట్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్ గౌడ్, జ్యోతి, పార్వతి, డివిజన్ అధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ఉప్పల్ -నవ భూమి:** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ లోని ఎస్ వైసి మున్సిపల్ గ్రౌండ్స్ వద్ద ఉప్పల్ యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కోయలకొండ రాజేష్,అశోక్ నగర్ లో మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు మొసలి శ్రీనివాస్ రెడ్డి, మల్లాపూర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు,మహిళ నాయకురాళ్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికి
# వినతిపత్రం అందచేసిన కాట శ్రీనివాస్ గౌడ్

◆ రైతులకు రైతు భరోసా విడుదల చేయండి
◆ మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన కాట శ్రీనివాస్ గౌడ్



**పఠాన్ చెరు – నవభూమి ప్రతినిధి:** వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం అందచేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో.. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్ పూర్, పటాన్ చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల.. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్ చెరు రైతాంగానికి కాట శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.

# పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం

◆ ఆదర్శ పాఠశాలగా బొల్లారం ఉన్నత పాఠశాల
◆ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పఠాన్చెరు – నవభూమి ప్రతినిధి:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న బొల్లారం మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలలో అదనపు తరగతులు నిర్మించడంతోపాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దుతున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 37 లక్షల 50 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన అదనపు తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపాలిటీలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు స్థానిక పరిశ్రమలలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వీరి పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో బొల్లారం జిల్లా పరిషత్ మండల పరిషత్ పాఠశాలలను ఆధునీకరించామని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు తరగతి గదులు నిర్మించడంతోపాటు మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. 25 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ప్రతి తరగతికి పెయింటింగ్, ఫ్లోరింగ్ తో పాటు రంగురంగుల బొమ్మలు, వివిధ శాస్త్రవేత్తల చిత్రాలు వేయించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల ఆవరణలో గల క్రీడా ప్రాంగణాన్ని సైతం ఆధునికరిస్తున్నామని తెలిపారు. వాలీబాల్, బ్యాడ్మింటన్, కోకో, కబడ్డీ కోర్టులను సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్నత పాఠశాలలో 975 మంది, ప్రాథమిక పాఠశాలలో 250 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో పాఠశాలను మరింత అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో అరుణ, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# 21న పటాన్ చెరులో అంతర్జాతీయ యోగా దినోత్సవం

◆ పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
◆ మైత్రి మైదానంలో భారీ ఏర్పాట్లు
◆ భారీ సంఖ్యలో హాజరుకానున్న విద్యార్థులు, యువకులు, క్రీడాకారులు, అధికారులు



**పటాన్ చెరు – నవభూమి ప్రతినిధి :** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో భారీ స్థాయిలో యోగా దినోత్సవం వేడుకలు ఏర్పాటు చేస్తున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో.. వివిధ శాఖల అధికారులు, యోగ నిర్వహణ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మైత్రి మైదానంలో. యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగ యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్న సమున్నత లక్ష్యంతో ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ అనే పదం పరమాత్మతో మనస్సు యొక్క అనుసంధానం ఫలితంగా పరిపూర్ణమైన సమస్థితిని లేదా మానసిక సమతుల్యతను సూచిస్తుందని తెలిపారు. యోగ దినోత్సవం లో ప్రతి ఒక్కరి పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.


## నాగారం అభివృద్ధి కార్యక్రమాలపై విపులంగా చర్చించిన సిడిఎంఎ అధికారిణి అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి జ్యోష్న



**నాగారం, జూన్ 19,(నవభూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కోసం 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిఎంఎఅసిస్టెంట్ డైరెక్టర్ శ్రీమతి జ్యోష్న,మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధి 3వ వార్డులోని పార్క్ లో బ్లాక్ ప్లాంటేషన్ మొక్కలను నాటినారు. అలాగే కాలనీలోని విధి కుక్కల నియంత్రణకు ఎబిసి కెన్నెల్ ను సందర్శించి కుక్కలకు పరిమితిలో పిల్లలను కనకుండా ఆపరేషన్ చేయాలని సూచనలు చేసారు. అలాగే కంపోస్ట్ తయారీ కేంద్రాన్ని సందర్శించి అందులో నుండి వేస్ట్ వాటర్ పోవడానికి కాలువలు లాగా చేయాలని డిఈకి సూచించారు. నాగారం మహిళా సంఘాల పరస్పర చర్యలు, సంభాషణల్లో భాగంగా సమావేశం ఏర్పచి వారు తయారు చేస్తున్న వస్తువుల పైన మీ సంఘాల పేర్లను, అడ్రస్సులు ఫోన్ నెంబరు నమోదు చేయాలని సంఘాలకు సూచనలు చేశారు. మీరు చేస్తున్న వస్తువులకు వాటి ప్రాముఖ్యత గురించి ప్రచారం చేసి మీకు వస్తువులకు అమ్మకాలపై ప్రాధాన్యత చూపెట్టాలని మేడం గ్రూప్ సంఘాలకు తెలియజేశారు. అదేవిధంగా మహిళ సమాఖ్య,సర్ఫ్ వారి వస్తువులను వారు తయారు చేసిన వంటలను ప్రాజెక్టు డైరెక్టర్ సందర్శించి చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా మురికి కాలువలో రీసెట్లింగ్ వాటర్ ను సందర్శించి రేలింగు, మెస్సు ఫెన్సింగ్ చేయాలని మేడం కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కమిషనర్ ఇది రోడ్ వైడింగ్ పోతుందని మేడంకు వివరిస్తూ మెష్ తీయడం జరిగిందని చెప్పారు.
అదేవిధంగా వర్తక వ్యాపార లైసెన్సులను మేడం సందర్శించారు. సమీపంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి న్యూరల్ పెయింటింగ్ ను చూసి చాలా సంతోషంగా వ్యక్తం చేశారు. అలాగే నర్సరీలో చెట్లు పెద్దగా పెరిగిన మొక్కలను ఇండస్ట్రియల్ ఏరియాలోని పార్కులలో మొక్కలు నటించడం జరిగిందని వివరిస్తూ తెలిపారు.

## దమ్మాయిగూడలో విస్తృతంగా పర్యటించిన
# అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా

**దమ్మాయిగూడ,జూన్19,(నవభూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని చీర్యాల గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను మున్సిపల్ కమిషనర్ నాగమణి తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా ఇందిరమ్మ ఇండ్లనుపరిశీలించడం జరిగింది. గురువారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి 4వ వార్డులోని అహ్మద్ గూడలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను,వీకర్ సెక్షన్ కాలనీ లో ఉన్న అంగన్వాడి స్కూల్ లో తనిఖీ చేయడం జరిగింది. అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా మాట్లాడుతూ చిన్న పిల్లలకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించి వారి బాగోగులను పరిరక్షించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎ.నాగమణి, డిఈఈ బాల మురళి,డి.ఈ.ఈ భగవంత్ రావు,చీర్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్

- వర్షాకాల ముందస్తు పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించిన
- కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్ -నవభూమి:** పారిశుద్ధ్యంపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులకు దూరంగా ఉండొచ్చన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలమేరకు రాబోయే వర్షాకాలంలో ప్రజారోగ్యం, పారిశుద్ధ్యంపై ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప్పల్ వెంకటేశ్వర స్వామి టెంపుల్ రోడ్,గాంధీ నగర్ లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీలోని రోడ్లను ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేసి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసి చెత్తను ఎత్తివేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్,డిఈ చందన,లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవ్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మహంకాళి రాజు,అలుగుల అనిల్ కుమార్,నాగారం వెంకటేష్, ప్రేమ్, కుశంగల సతీష్ ముదిరాజ్, కాటపల్లి విజయ్ కుమార్,బొడిగె మల్లేష్,నాగు నాయక్,ఉపేందర్, కావాలి రాము, ప్రశాంత్ రెడ్డి, శానిటైజర్ సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్ -నవభూమి:** ఇటీవల మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు,వారితో పాటు డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,మేడ్చల్ కూకట్పల్లి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంఛార్జిలు తోటకూర వజ్రేష్ యాదవ్,బండి రమేష్,కోలన్ హనుమంత్ రెడ్డి,మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి,మాజీ జిల్లాపరిషత్ చైర్మెన్ శరత్ చంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## పీసీఐ పాలకమండలి సభ్యుడిగా వెంకటరమణ



**హైదరాబాద్-నవభూమి:** ఢిల్లీలోని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) కేంద్ర పాలకమండలి సభ్యులుగా హైదరాబాద్‌లోని ఆజాద్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ముప్పవరపు వెంకటరమణ నియమితులయ్యారు. అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) తరపు నుంచి ఆయనను పీసీఐ కేంద్ర పాలక మండలి సభ్యుడిగా సిఫారసు చేశారు. ఈ నేపథ్యంలో ఈయనను ఐదేళ్ల కాలానికి పాలకమండలి సభ్యుడిగా నియమిస్తూ గురువారం ఆదేశాలు జారీ అయ్యాయి.

ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ ఫార్మసీ కళాశాల యాజమాన్యాల సంఘం అభినందనలు తెలియజేసింది. సూర్యాపేట జిల్లా కోదాడ ప్రాంతానికి చెందిన వెంకటరమణ అఖిల భారత ఫార్మసీ ఉపాధ్యాయుల సంఘానికి ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్నారు.

# పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు

- ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం
- ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో నేతలు

**ఉప్పల్ -నవభూమి:**కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు దక్కుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి గౌరవించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథులుగా నియోజకవర్గం కో ఆర్డినేటర్లు పారిజాత నరసింహరెడ్డి, దుర్గం భాస్కర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు.నియోజకవర్గంలోని పది డివిజన్లకు పార్టీ అధ్యక్షులతో పాటు ఇతర అనుబంధ సంఘాల పదవులను సైతం నియమించడం జరుగుతుందన్నారు.అన్ని రకాల పదవులు కూడా పార్టీ కోసం పని చేసినటువంటి వారిని మాత్రమే గుర్తించి ఇస్తామన్నారు. ఇప్పటికే అన్ని డివిజన్లకు సంబంధించిన పదవుల కోసం పోటాపోటీగా దరఖాస్తులు సమర్పించారన్నారు.ఈకార్యక్రమంలో చెర్లపల్లి,ఉప్పల్,కాప్రా కార్పొరేటర్లు



బొంతు శ్రీదేవి,రజిత పరమేశ్వర్ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి, ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్,రఫీక్,నాగ శేషు,కాశెట్టి ప్రసాద్,కోలేపాక అంజయ్య,కాప్రా సాయి గౌడ్,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,విజయ్,శ్రీకాంత్ గౌడ్,మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్,ఎస్.సి. సెల్,బి.సి. సెల్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇవ్వాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.కార్పొరేట్ స్కూళ్లలో చదువుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఫీజులలో 50 శాతం వరకు రాయితీ ఇవ్వాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. విద్యాసంస్థల యాజమాన్యాలను కోరారు.ఆయన అన్ని స్కూల్,కాలేజ్ ల్లో స్వయంగా తిరిగారు.కార్పొరేట్ స్కూళ్లలో చదువుకుంటున్న ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో కార్మిక,పేద,మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉంటాయన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులలో రాయితీ ఇచ్చేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ సహకార సంఘాన్ని సందర్శించిన పీఏసీఎస్ కార్యదర్శులు



**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 19 (నవ భూమి ప్రతినిధి):** తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు సందర్శించారు. గురువారం సహకార విద్యలో శిక్షణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని పీఏసీఎస్ కార్యదర్శులు సంఘాన్ని సందర్శించి సంఘం అధ్యక్షులు జిల్లా సహకార బ్యాంకు చైర్మన్, తెలంగాణ కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు అందించే సేవలు, సంఘ అభివృద్ధికి కోసం తీసుకున్న నిర్ణయాలు, పనివిధానము తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సంఘం నిర్వహణ, సభ్యులకు అందించే సేవలో వివరాలను కొత్త కురుమ సత్తయ్య వారికి వివరించారు. రుణాల మంజూరి, రికవరీ వంటి అంశాలపై కార్యదర్శులకు వివరాలు అందించారు. అనంతరం సంఘ బ్రాంచీ బిఎన్ రెడ్డి నగర్, కోహెడా లోని సంఘం గోదాములను సదర్శించారు. ఈ కార్యక్రమంలో సీటీఐ ఫ్యాకల్టీ జీ ఈశ్వర్ రావు, సంఘం కార్యదర్శి వై రాందాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు భరోసా పూర్తి స్థాయిలో అమలు చేయాలి

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి
- వ్యవసాయ శాఖ మంత్రికి బీఆర్ఎస్ బృందం వినతి





**అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 19 (నవ భూమి ప్రతినిధి)**రంగారెడ్డి జిల్లాలో అర్హులైన రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని రైతులకు ఇతర రైతుల మాదిరిగానే రైతు భరోసా ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చివరి మూడు, నాలుగు రోజులుగా వర్షాకాలం సీజన్ పంటలకై రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయం అందించడం ప్రారంభించిందని చెప్పారు. అయితే రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్ మెట్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం, బాలాపూర్, మహేశ్వరం, శంషాబాద్, రాజేంద్రనగర్, గండిపేట, శేరిలింగంపల్లి మండలాల్లోని 48,184 ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్న 36,220 మంది రైతులకు రైతు భరోసా నిధులు జమ కాలేదని తెలిపారు. తాము కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన రైతులమేనని, వ్యవసాయం చేస్తూనే ఉన్నామని, అందువల్ల తమకు కూడా పెట్టుబడి సహాయం అందించాలని అన్నారు. కొంతమంది రైతులకు మాత్రమే రైతు భరోసా అమలు చేయడం అన్యాయమన్నారు. వచ్చే 10 రోజుల్లో ఆయా మండలాలకు చెందిన రైతులకు కూడా రైతు భరోసా అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షం భారీ స్థాయిలో ఉద్యమానికి దిగుతామని స్పష్టం చేశారు. మంత్రిని కలిసిన వారిలో పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, రైతు బంధు జిల్లా మాజీ అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్వీ రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కృపేశ్, మాజీ జడ్పీటీసీ కర్నాటి రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు విఠల్ రెడ్డి, కిషన్ గౌడ్, ఆకుల యాదగిరి, పాశం దామోదర్, పశ్చ భాష, బూడిద రాంరెడ్డి, అంజిరెడ్డి, జేర్కొని రాజు, బుగ్గరాములు, నిట్టు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.